క్లుప్తంగా

ఘనంగా బ్రహ్మోత్సవాలు



నల్లబెల్లి: మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి శ్రీనివాస్ శర్మ, సీతారామశాస్త్రీలు వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమం, స్వామివారి కళ్యాణం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త తాటిపెల్లి రవీందర్, సుదర్శన్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మన్‌కు సన్మానం



పర్వతగిరి: తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్‌గా నియామకమైన మార్నేని రవీందర్‌రావును స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా చరిత్రలోనే డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ చైర్మన్‌గా నియమితులు కావడం ఇదే తొలిసారి కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్‌రావు, కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు విక్టరీ బాబు, పోగుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

సంగెం: మండల కేంద్రానికి చెందిన మెట్టుపల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమాశంకర్ ఎలక్ట్రీషియన్ గ్రూపు తరఫున రూ.14 వేలు బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. అందజేసిన వారిలో కుంటపల్లి ఉమాశంకర్, మునుకుంట్ల చందు, చిన్నపల్లి సదానందం, సాల్మన్, రాకేష్, అనిల్, రమేష్, కోడూరి కృష్ణ, తంగెళ్ల శ్రీధర్, ప్రసాద్, శ్రీనివాస్ ఉన్నారు.

రాధక్క మృతి బాధాకరం

నర్సంపేట: గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి జీవిత సహచరి రాధక్క(86) అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం రాధక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాధక్క జీవితాంతం ప్రజల పక్షాన దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భారతదేశంలో మితవాద రివిజనిస్ట్ విధానాలతో ప్రజలను మోసం చేస్తూ పాలక వర్గ పార్టీలకు తోకలుగా మారిన రివిజనిస్టు పార్టీల బండారాన్ని బట్టబయలు చేశారన్నారు. ఆయన వెంట ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి జక్కుల తిరుపతి, సారంగపాణి, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి అజయ్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, పీవైఎల్ నాయకుడు దేవేందర్ ఉన్నారు.

ఇన్‌ఫెక్షన్ నివారణకు మెన్స్ట్రువల్ కప్స్

రాయపర్తి(వర్ధన్నపేట): టాక్సిస్ షాక్ సిండ్రోమ్ వంటి బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ప్రమాదాల నుంచి రక్షణ పొందేందుకు మెన్స్ట్రువల్ కప్స్ ఎంతగానో దోహదపడతాయని బాలవికాస ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వసంత అన్నారు. బుధవారం వర్ధన్నపేటలోని బాలవికాస సెంటర్‌లో మహిళలకు మెన్స్ట్రువల్ కప్స్ హెల్త్ అండ్ మెనుస్ట్రువల్ కప్స్ వాడకంపై అవగాహన కల్పించారు. మెన్స్ట్రువల్ కప్స్ కప్స్ వినియోగంతో పర్యావరణానికి, ప్రకృతికి ఎలాంటి హాని జరుగకుండా ఉంటుందన్నారు. అనంతరం ఉచితంగా అందజేశారు. ఏరియా కోఆర్డినేటర్ పిట్టల రాణి, ప్రతినిధులు ఫాతిమా, అనురాధ, స్వాతి, చందన, మహిళలు పాల్గొన్నారు.

స్తంభాలు అమర్చిన అధికారులు



రాయపర్తి(వర్ధన్నపేట): మండలంలోని రాందాన్ తండాలో కర్ర స్తంభాలు అమర్చారు. ఈ సమస్యను మంగళవారం రైతులు సాక్షి దృష్టికి తీసుకొచ్చారు. కర్రలే విద్యుత్ స్తంభాలు శీర్షిన ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. బుధవారం కర్ర స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను అమర్చారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాక్షికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ భిక్షపతి, ఏఈ తరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

గీసుకొండ : ఎలుకుర్తిలో..



రాయపర్తిలో..



చెన్నారావుపేటలో..



సంగెం : గవిచర్ల మోడల్ స్కూల్‌లో





దుగ్గొండిలో..

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

● వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



పర్వతగిరి : విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట: నల్లబెల్లిలో దుస్తులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ మార్గం భిక్షపతి

పర్వతగిరి: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పిల్లలకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసే చరిత్ర ఇందిరమ్మ ప్రజాప్రభుత్వానికి దక్కుతుందన్నారు. త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్‌బాబు, జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్, ఎంపీటీసీలు రాజు,మహేంద్ర, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ శేఖర్‌రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్, ఎస్ఎంసీ చైర్మన్ గీత, ఎంఈఓ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, సెల్‌ఫోన్, విద్యార్థులపై ప్రభావం

గంజాయి, సెల్‌ఫోన్‌లు, ఈవ్ టీచింగ్‌లు నేటి తరం విద్యార్థులపై అధిక ప్రభావం చూపుతున్నాయని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎం పాక రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. సీఐ శ్రీనివాస్, ఎస్సై జి.వెంకన్నలను పిలిచి గ్రామాల్లో గంజాయి ఎక్కువగా విస్తరిస్తోందని, గంజాయి ఉన్న ప్రదేశాలను తక్షణమే గుర్తించాలని వారిని ఆదేశించారు. జెడ్పీటీసీ సింగ్‌లాల్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా విస్తరిస్తోందని ఎక్సైజ్ అధికారులు ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలాలు లేవని వాపోయారు.

విద్యార్థులపై బాధ్యతగా వ్యవహరించాలి

నర్సంపేట: ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించి విద్యాబోధన చేయాలని మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. పట్టణంలోని జెడ్పీఎస్ఎస్, యూపీఎస్‌లో విద్యార్థులకు బుధవారం ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను జెడ్పీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శాంతికుమార్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్.సదాశివలతో కలిసి పంపిణీ చేశారు. సంధ్య, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుగ్గొండి : ప్రభుత్వ ఉపాధ్యాయులు శిక్షణ పొంది ఉన్నత విద్యను అభ్యసించిన వారని వారు ప్రైవేట్ కంటే చాలా చక్కగా బోధిస్తారని జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీనివాసరావు, ఎంపీపీ కోమల, ఎంపీడీఓ అరుంధతి పుస్తకాలను పంపిణీ చేశారు.ఎంఈఓ సత్యనారాయణ, హెచ్ఎం రామస్వామి, పాల్గొన్నారు.

నెక్కొండ: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. పలు పాఠశాలల్లో విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఎంపీపీ జాటోతు రమేష్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంఈఓ రత్నమాల, ఎంఎస్ఓ రవికుమార్, ప్రధానోపాధ్యాయుడు జాన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘనస్వాగతం..

నర్సంపేట రూరల్ : బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కమ్మపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సర్దార్ అన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను అందించారు. కార్యక్రమంలో లక్పతి, వసంతరాణి, సీఆర్పీ చంద్రమౌళి, రాధిక పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటతో పాటు పలు గ్రామాల్లో విద్యార్థులకు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు పుస్తకాలు, యూనిఫాంలను అందచేశారు.

గీసుకొండ : ప్రభుత్వ పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను అందించిన ఘనత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఎంపీపీ బీమగాని సౌజన్య అన్నారు. బుధవారం ఆమె ఎలుకుర్తి, మనుగొండ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ చేశారు. హెచ్ఎంలు బాలకుమార్, దయాకర్, పాల్గొన్నారు.

సంగెం: బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్‌లో ఎంపీపీ కళావతి, ఎంపీటీసీ సంపత్‌రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ గోనే రాధిక, ప్రిన్సిపాల్ ముజుబూర్ రహమాన్, వెంకటపూర్ యూపీఎస్‌లో అమ్మ ఆదర్శ కమిటి చైర్‌పర్సన్ సంగీత, పంచాయతీ కార్యదర్శి ఖలీల్, ప్రధానోపాధ్యాయుడు నారాయణశాస్త్రిలు విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు.

చెన్నారావుపేట: సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల నోడల్ ఆఫీసర్ సరళ అన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులకు బుధవారం యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పాపమ్మ, మోతె ఇంద్రసేనారెడ్డి, పాల్గొన్నారు.

రాయపర్తి: ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కోరారు. బుధవారం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీటీసీ ఐత రాంచందర్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



నర్సంపేటలో..



నర్సంపేట రూరల్ : కమ్మపల్లి పాఠశాలలో..



ఖానాపురం : బుధరావుపేటలో యూనిఫాంలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు



నల్లబెల్లిలో..

మైక్‌సెట్ బహూకరణ

చెన్నారావుపేట: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన క్లిప్ప రమేష్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు బుధవారం మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు, పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా మైక్ సెట్ అందించడం జరిగిందన్నారు. గ్రామ పెద్దలు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి



నర్సంపేట: ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, యువజన సంఘం డివిజన్ నాయకుడు కొత్తకొండ రాజమౌళిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయ అధికారికి బుధవారం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠినచర్యలు తీసుకోవాలని, అధికారులపై దీనిపై నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొత్తకొండ అంజిత్, వంశీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

సంగెం: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. తీగరాజుపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజు విజయ–సూర్యనారాయణ(72) దంపతులకు కుమారుడు కన్నయ్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కులవృత్తి గోల్డ్‌వర్క్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. సూర్యనారాయణకు 15 ఏళ్ల క్రితం పక్షవాతం వచ్చింది. ఆ తర్వాత కుడి కాలుకు ఇన్ఫెక్షన్‌తో సర్జరీ జరిగింది. 2019లో గుండెకు బైపాస్ సర్జరీ చేశారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సూర్యనారాయణ జీవితంపై విరక్తి చెంది బుధవారం సాయంత్రం గడ్డి మందు తాగి ఇంటిలోపల ఘడియ పెట్టుకుని పడుకున్నాడు. హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి వచ్చిన భార్య విజయ తలుపు తీయడానికి ప్రయత్నించింది. చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు తెరిచి చూసింది. వెంటనే సూర్యనారాయణను ఆస్పత్రికి తరలించడానికి ప్రయత్నించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి కుమారుడు కన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్.నరేశ్ తెలిపారు.

ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

● మండల సభ ఏకగ్రీవ తీర్మానం



సభలో తీర్మానం ప్రవేశపెడుతున్న ఎంపీటీసీలు

దుగ్గొండి : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి కేసుల పాలైన ఉద్యమకారులకు మండల కేంద్రంలో ఇంటి స్థలాలు కేటాయించాలని చాపలబండ ఎంపీటీసీ పిండి కుమారస్వామి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మండల సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాట్ల కోమల అధ్యక్షతన బుధవారం జరిగింది. సభకు హాజరైన ఎంపీటీసీలు పలు సమస్యలు లేవనెత్తారు. పీహెచ్‌సీల్లో వైద్యులు ఉందుబాటులో ఉండటం లేదని దుగ్గొండి ఎంపీటీసీ మోర్తాల రాజు అన్నారు. విద్యుత్ రోజుకు 20 నుంచి 50 సార్లు పోయివస్తుందని మహ్మదాపురం పీఏసీఎస్ చైర్మన్ ఊరటి మహిపాల్‌రెడ్డి ఏఈ రామ్మూర్తిని నిలదీశారు. మార్కెట్‌లో యూఎస్ 7067, సాకేత్ లాంటి విత్తనాలు కొరత ఉన్నాయని చెబుతున్నారని అవి బ్లాక్ మార్కెట్‌లో రూ.3 వేల వరకు విక్రయిస్తున్నారని నాచినపల్లి పీఏసీఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రావు వ్యవసాయశాఖ అధికారిపై మండి పడ్డారు. బడిబాట కార్యక్రమం పేరుతో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరగకుండా కేవలం గ్రామానికి వచ్చి ఓ ఫోటో తీసుకుని అప్‌లోడ్ చేసి వెళ్లి పోతున్నారని, అలా అయితే విద్యార్థుల సంఖ్య ఎలా పెరుగుతుందని ఎంపీటీసీలు ఎంఈఓ సత్యనారాయణను నిలదీశారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీఓ లెక్కల అరుంధతి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ జీవన్‌రెడ్డి

నర్సంపేట: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్, విజ్‌డమ్ హైస్కూల్‌లో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, కానీ బాలలు పౌరులవ్వడం కంటే ముందే బాలకార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జనాభావృద్ధిలోనే కాకుండా బాల కార్మికులు అధికంగా కలిగిన దేశంగా నిలిచిందన్నారు. బాలకార్మికుల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం పేదరికం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల సదుపాయం లేక పోవడం కూడా పిల్లల జీవితాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి, ప్రిన్సిపల్ జీవన్‌రెడ్డి, విజ్‌డమ్ పాఠశాల డైరెక్టర్ జావెద్, అకాడమిక్ ఇన్‌చార్జ్ నాజియాఇక్బాల్, వైస్ ప్రిన్సిపల్ ప్రకాశ్, ఏఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సోషల్ వర్కర్ రాము సేవక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రభుత్వ భూమిని సర్వే చేయాలి



నర్సంపేట: స్థానిక ఎన్‌టీఆర్ నగర్‌లోని సర్వే నంబర్ 111 భూమిని సర్వే చేసి పేదలకు పట్టాలు ఇవ్వాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కమిటీ సభ్యుడు కందికొండ కుమార్ డిమాండ్ చేశారు. పేదలు వేసుకున్న గుడిసెను సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేనంబర్ భూమి డీబీఆర్పీ ఆధ్వర్యంలో 2021లో పేదలు గుడిసెలు వేసుకోగా జూలూరి లచ్చమ్మ ఈ భూమి మాది అంటూ గుడిసెలు వేసుకున్న వారిపై కేసులు పెట్టిందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు గుడిసెలు వేసుకున్న దళితులపై కేసు నమోదు చేశారు. కాని లచ్చమ్మ పట్టా లేక ప్రభుత్వ భూమా అని సర్వే చేయాలని ఆ సంఘం కోరినా ఇప్పటి వరకు ఎందుకు సర్వే చేయాలని ప్రశ్నించారు. సర్వే చేయక పోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

మహిళలు ఉన్నతంగా ఎదగాలి



సంగెం: ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధితో మహిళలు ఉన్నతంగా ఎదగాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ పావని కోరారు. బుధవారం మండలంలోని వంజరపల్లిలో కావేరి గ్రామైక్యసంఘం సభ్యులకు మహిళా చట్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సేవలను, ప్రభుత్వం అందించే ప్రతి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



నర్సంపేట రూరల్ : మండలంలోని కమ్మపల్లిలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాల పండుగను బుధవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలను తయారుచేసి డప్పు వాయిద్యాల, పోతరాజు వేషధారణలు, నృత్యాల మధ్య గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ఆలయానికి తీసుకొచ్చి బోనాలు సమర్పించారు. బోనాలకు మెపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ బోనాల పండుగను గ్రామంలోని ముదిరాజ్‌లంతా కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ అధ్యక్షులు యాదగిరి, గ్రామ అధ్యక్షుడు భిక్షపతి, సొసైటీ కార్యదర్శి రవి, పాల్గొన్నారు.

కోళ్లఫాంను సందర్శించిన అధికారులు



రాయపర్తి: మండలంలోని పన్యానాయక్‌తండాలో నిర్మిస్తున్న చిత్తలూరి సంధ్యారాణి కోళ్లఫాం నిర్మాణాలను బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, గ్రామస్తులతో మాట్లాడుతూ ఫౌల్ట్రీ ఫాం నిర్మాణాలను నిలిపివేయాలని కోరుతూ గత కొన్ని రోజులుగా తండావాసులు ఆందోళన చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో తండావాసులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరగా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్, ఎంపీడీఓ కోళ్లఫాం నిర్మాణాలను సందర్శించి పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు పంపించనున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట: మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన సీనియర్ కామ్రేడ్ అల్లం నారాయణ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి అద్దూరి రాజు, ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకులు జవహర్‌లాల్ మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ ఈ ప్రాంతంలోని రైతాంగ ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి: మండలంలోని ఏనుగల్లు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న భక్తాంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి ఆలయ కమిటీ బాధ్యులు బుధవారం విరాళాలు సేకరించారు. గ్రామానికి చెందిన వక్కల రేణుకరాజు రూ.10,016, దుద్దు అనితామహేందర్ రూ.11,016లు ఆలయ నిర్మాణకర్త గూడ నరేందర్‌కు అందజేశారు.

కోతకు గురైన కెనాల్



రాయపర్తి(వర్ధన్నపేట): వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి తూము వద్ద ఎస్సారెస్పీ కెనాల్ కట్ట కోతకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. త్వరలో వచ్చే వర్షాలకు పూర్తిగా కోతకు గురై గండిపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మరమ్మతులు చేయించి పరిష్కరించాలని కోరుతున్నారు.


వీఓఏపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పూలక్క

నల్లబెల్లి: అవినీతి అక్రమాలకు పాల్పడి ఫోర్జరీ సంతకాలతో మూడుచెక్కలపల్లి రాణి రుద్రమదేవి మహిళా పొదుపు సంఘంలో రుణాలు మంజూరు చేసిన వీఓఏ ప్యారీపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధికారులను డిమాండ్ చేశారు. మూడుచెక్కలపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం సభ్యుల తీర్మానం లేకుండా వీఓఏ సీసీఎల్ రుణం మంజూరు చేసిందన్నారు. అక్రమంగా రుణం ఇప్పించిన వారి నుంచి రూ.5 వేల చొప్పున మాముళ్ల వసూలు చేసుకుందని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందిస్తూ ఇంతటి అవినీతికి పాల్పడిన వీఓఏ ను వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని కోరారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన రాణి రుద్రమదేవి కార్యదర్శి మంజుల భర్త కుమారస్వామిపై భౌతిక దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం



గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో తన కూతురు సుంకరి మాన్వి మొదటి పుట్టిన రోజు సందర్భంగా కార్పొరేటర్ సుంకరి మనీషాశివకుమార్ దంపతులు చర్చి నిర్మాణానికి సాయం చేసి ఆదర్శంగా నిలిచారు. బుధవారం నిర్మాణంలో ఉన్న మిస్పా బాప్టిస్టు చర్చి స్లాబ్ వేసేందుకు రూ.1.21 లక్షలు అందించి పనులకు శంకుస్థాపన చేశారు. కూతురు జన్మదిన వేడుకలు నిర్మాణం జరుగుతున్న చర్చి వద్దే కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. చర్చి పాస్టర్ సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు గోలి రాజయ్య, నాసం మల్లేశం, పిట్టల రాజు, బొల్లం రాజయ్య, కొండ రాధ, సంజీవ, రవీందర్, సురేశ్, చిరంజీవి, భిక్షపతి, పృధ్వీరాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.